ప్రజా గొంతు వినిపించేందుకు మరోసారి అవకాశమివ్వండి

- ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి

ప్రజాశక్తి - భీమవరం

శాసన మండలిలో ప్రజా గొంతు వినిపించేందుకు మరోసారి అవకాశం కల్పించాలని ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి కోరారు. వచ్చే ఏడాది మార్చిలో జరగనున్న ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా గోపిమూర్తిని యుటిఎఫ్ మరికొన్ని సంఘాలు సంయుక్తంగా మద్దతు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో భీమవరంలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో బుధవారం జరిగిన పాత్రికేయుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత గడిచిన 20 నెలల కాలంలో ఉభయ గోదావరి జిల్లాల్లో 110 మండలాలు, 14 మున్సిపాల్టీలు, మూడు కార్పొరేషన్లలో పర్యటించి అక్కడి పాఠశాలల సమస్యలు, ఉపాధ్యాయుల సమస్యలు తెలుసుకుని అధికారుల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షక, సామాన్య ప్రజానీకం సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేశానని వివరించారు. సమస్యలపై శాసనమండలిలో గొంతు వినిపించడమే కాకుండా మండలి బయట కూడా సమస్యలపై పని చేశానని తెలిపారు. ముఖ్యంగా ఎనిమిది గంటల పని విధానం రద్దు, 4 లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా శాసనమండలిలో తన వాణి వినిపించానని చెప్పారు. పి-4లో ఉపాధ్యాయులను భాగం చేసిన నేపథ్యంలో పూర్తిగా వ్యతిరేకించి ప్రభుత్వం ఉపసంహరించుకునేలా పోరాడ మన్నారు. సోషల్ వెల్ఫేర్, ఎయిడెడ్ కళాశాలల్లో పని చేస్తున్న వివిధ రకాల లెక్చరర్ల సమస్యలపై పని చేసినట్లు చెప్పారు. అన్ ఎయిడెడ్ లెక్చరర్లను రెగ్యులర్ చేయాలని, కాంట్రాక్ట్ లెక్చరర్‌లకు జీతాలు పెంచాలని ప్రాతినిధ్యం చేశానన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గోపీమూర్తి

పోలవరం నిర్వాసితులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీని అందించాలని మండలిలో ప్రస్తావించానని తెలిపారు. బడ్జెట్ సందర్భంగా మండలిలో ఎమ్మెల్సీలకు ఇచ్చిన రూ.లక్ష గిఫ్టును తాను నిరాకరించానన్నారు. ప్రభుత్వం వైపు, ప్రతిపక్షం వైపు ఒరిగిపోకుండా నికరంగా నిలబడి ప్రజా సమస్యలపై తన గళాన్ని వినిపించానని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఈ ఏడాది పదో తరగతిలో మంచి ఫలితాలు వచ్చాయన్నారు. తాను చదువుకున్న మట్లపాలెం పాఠశాల విద్యార్థికి 592 మార్కులు వచ్చాయని, ఆ విద్యార్థి జిల్లాలో ప్రభుత్వ స్కూల్స్‌లో ఫస్ట్‌లో నిలిచారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ప్రోత్సహించే విధంగా విద్యార్థుల ఫొటోలతో ప్రభుత్వం ప్రచారం చేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. 2027 ఎన్నికలో ఎమ్మెల్సీగా మరోసారి పోటీ చేసే అవకాశం లభించిందని, పూర్తి కాలం అవకాశం కల్పిస్తే అన్ని ప్రజా ఉద్యమాల్లో పాల్గొంటూ పిడిఎఫ్ పక్షాన ఉద్యమ నాయకునిగా ప్రజాగొంతును మండలిలో వినిపిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పిఎస్ విజయరామరాజు, పి క్రాంతికుమార్ పాల్గొన్నారు.

5జితో జనం జేబులకు చిల్లు

- నెట్‌వర్క్ స్లైసింగ్ పేరుతో ప్రీమియం ఛార్జీలు
- ఆదాయమే లక్ష్యంగా జియో, ఎయిర్‌టెల్ ఎత్తుగడలు
- ట్రాయ్‌తో సంప్రదింపులు

హైదరాబాద్ :

న్యూఢిల్లీ: దేశంలోని ప్రయివేటు టెలికాం దిగ్గజాలు రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్ సామాన్య వినియోగదారుల జేబులకు చిల్లు పెట్టేందుకు సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే వరుస ఛార్జీల పెంపునతో త్రీవ భారం మోపుతున్న ఈ టెలికం కంపెనీలు వినియోగదారులను మరింత పిండేసుకోవడానికి టెలికం శాఖ వర్గాలతో తీవ్రంగా సంప్రదింపులు చేస్తున్నాయని రిపోర్టులు వస్తున్నాయి. 5జి వినియోగదారుల నుంచి నెట్‌వర్క్ స్లైసింగ్ పేరుతో కొత్త ఛార్జీల వసూలుకు రంగం సిద్ధం చేస్తున్నాయి. ఇప్పటివరకు ఉచితంగా లేదా 4జి ధరకే లభించిన 5జి సేవలు ఇకపై ప్రీమియం ట్యాగ్‌తో భారంగా మారనున్నాయి.

అదనపు వసూళ్లకు అస్త్రం..

ప్రస్తుతం అందరికీ ఒకే రకమైన నెట్‌వర్క్ అందుబాటులో ఉండగా ఇకపై ఆ నెట్‌వర్క్‌ను ముక్కలు చేసి (స్లైసింగ్) నాణ్యమైన సేవలు కావాలనుకునే వారి వద్ద నుండి అదనపు వసూళ్లు చేయాలని జియో, ఎయిర్‌టెల్ భావిస్తున్నాయి. అంటే.. అధిక వేగం లేదా తక్కువ లాటెన్సీ (తక్కువ సమయంలో వేగంగా సమాచారం) కావాలంటే కస్టమర్లు తమ సాధారణ ప్లాన్ల కంటే ఎక్కువ ధర కలిగిన ప్రీమియం ప్లాన్లు తీసుకోవాల్సి ఉంటుంది. ఇది పరోక్షంగా సామాన్య వినియోగదారులను తక్కువ నాణ్యత కలిగిన నెట్‌వర్క్‌కే పరిమితం చేసి.. డబ్బున్న వారికి ఫాస్ట్ లేన్ కేటాయించడమేనని నిపుణులు భావిస్తున్నారు.

నెట్ న్యూట్రాలిటీకి ముప్పు..

టెలికాం కంపెనీల ఈ నిర్ణయం అందరికీ సమానమైన ఇంటర్నెట్ (నెట్ న్యూట్రాలిటీ) సూత్రానికి విరుద్ధమనే ఆందోళనలు వెల్లువెత్తుతున్నాయి. ఇంటర్నెట్ సేవల్లో విచక్షణ చూపకూడదనే నిబంధనలు ఉన్నప్పటికీ.. సాంకేతికత పేరుతో కంపెనీలు విభిన్న టారిఫ్ ప్లాన్లను తీసుకురావాలని చూస్తున్నాయి. ఒకవేళ ట్రాయ్ దీనికి గ్రీన్ సిగ్నల్ ఇస్తే గతంలో డేటా ధరలతో పోటీ పడిన కంపెనీలు.. ఇప్పుడు ప్రీమియం సేవల పేరుతో వినియోగదారుల నుండి భారీగా దండుకునే అవకాశం ఉంది.

సామాన్యుడిపై ప్రభావం..

ఇప్పటికే పెరిగిన రీఛార్జ్ ధరలతో సతమతమవుతున్న సామాన్యుడికి ఈ 5జి ప్రీమియం బాదుడు కోలుకోలేని దెబ్బ కానుంది. సాధారణ డేటా వినియోగం కంటే గేమింగ్, హై-క్వాలిటీ వీడియో స్ట్రీమింగ్ వంటి సేవలను వాడేవారు కచ్చితంగా ఈ ప్లాన్ల వైపు మళ్లేలా కంపెనీలు పరోక్షంగా ఒత్తిడి తెచ్చే అవకాశం ఉంది. ఫలితంగా టెలికాం ఆపరేటర్ల సగటు ఆదాయం (ఎఆర్‌పియు) పెరగడం ఖాయమని మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. వినియోగదారులకు మాత్రం ఇది మోయలేని భారమేనని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

కార్మిక శిబిరాలపై నిఘా ఉంచాలి

- అమరావతి అభివృద్ధి సంస్థ చైర్మన్ లక్ష్మీపార్థసారథి

ప్రజాశక్తి - తుళ్లూరు (గుంటూరు జిల్లా)

ప్రపంచ బ్యాంకు బృందం మలివిడత పర్యటనకు రాకముందే రాజధాని అమరావతిలోని కార్మిక శిబిరాల్లో పూర్తిస్థాయి మౌలిక వసతులు కల్పించాలని కాంట్రాక్టు సంస్థల ప్రతినిధులను అమరావతి అభివృద్ధి సంస్థ ఛైర్‌పర్సన్, ఎండి డి.లక్ష్మీపార్థసారథి, సిఆర్‌డిఎ కమిషనర్ వి.విజయరామరాజు ఆదేశించారు. తుళ్లూరు మండలం రాయపూడిలోని ఎడిసి బ్లాక్-డి కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో వారు మాట్లాడారు. తనిఖీల్లో కొన్ని శిబిరాల్లో కనీస సౌకర్యాలు కూడా లేకపోవడాన్ని గుర్తించామని, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చి నిర్మాణ పనులు చేస్తున్న కార్మికులకు మెరుగైన వసతులు కల్పించాలని, అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. కార్మిక శిబిరాలపై అధికారులు నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు. ఇంజనీరింగ్ ఉన్నతాధికారులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఉదయం, రాత్రి శిబిరాలను తనిఖీ చేయాలని, ప్రతి క్యాంపులో సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ తప్పని సరిగా ఉండాలన్నారు. సెంట్రల్ కిచెన్, తాగునీరు, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ప్రపంచ బ్యాంకు షరతుల ప్రకారం పర్యావరణ, సామాజిక నిర్వహణ ప్రణాళికలను వంద శాతం అమలు చేయాలని, ఈ నెలాఖరు నాటికి అన్ని వసతులు పూర్తిచేయాలని సూచించారు. సమావేశంలో ఇంజనీర్ ఇన్ చీఫ్ ఆర్. గోపాలకృష్ణారెడ్డి, చీఫ్ ఇంజనీర్లు బి.నరసింహమూర్తి, సిహెచ్.ధనుంజయ, ఎడిసి ఇఎస్ఎంజి హెడ్ డాక్టర్ కె.వి.గణేష్‌బాబు, ఇఎస్ఎంజి, పిఎంఎ

సమీక్షలో మాట్లాడుతున్న ఎడిసి చైర్ పర్సన్ లక్ష్మీపార్థసారథి, పక్కన విజయరామరాజు

సిపిఎం సానుభూతిపరులు రాణి కిరణ్ కన్నుమూత

- రేపు విశాఖలో అంత్యక్రియలు

ప్రజాశక్తి-గుంటూరు

సిపిఎం సానుభూతిపరులు రాణికిరణ్ (76) బుధవారం కన్నుమూశారు. కొంత కాలంగా అమె అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నారు. నాలుగైదు రోజులుగా అనారోగ్య సమస్య తీవ్రమై విశాఖ పట్టణంలోని ఆమె స్వగృహంలో మరణించారు. ఆమె రెండో కుమార్తె భీమినేని సుధాకిరణ్ ప్రజాశక్తి గుంటూరు డెస్క్ ఇన్‌ఛార్జ్‌గా అల్లుడు పాశం రామారావు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుగా పనిచేస్తున్నారు. రాణికిరణ్ భర్త సుదీర్ఘకాలం ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రస్తుతం పల్నాడు జిల్లాలోని అమరావతిలో ప్రభుత్వ టీచర్‌గా పనిచేశారు. రిటైర్మెంట్ తర్వాత విశాఖలో స్థిరపడ్డారు. ఐదేళ్ల క్రితం ఆయన మరణించారు. వారికి ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఆమె కుమార్తెలు, అల్లుళ్లు ప్రజాతంత్ర ఉద్యమంలో పని చేస్తున్నారు. రాణికిరణ్ అంతిమయాత్ర గురువారం నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రాణికిరణ్ భౌతికకాయాన్ని ప్రజాశక్తి జనరల్ మేనేజర్ ఎం వెంకటేశ్వరరావు సందర్శించి నివాళులర్పించారు.

నిడో హెమ్ ఫైనాన్స్ లిమిటెడ్
(గతంలో ఇడెల్‌పీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)(నిడొ),
రిజిస్టర్డు ఆఫీసు: టవర్ 3, 5వ అంతస్తు, వింగ్-బి, కోహినూర్ సిటీ మాల్, కోహినూర్ సిటీ, కిరోల్ రోడ్, కుర్ల (డబ్ల్యు), ముంబయి-400070, రీజినల్ ఆఫీసు చిరునామా: 4వ అంతస్తు, జానకీ అవెన్యూ, నం.1-11-220/15, బృందావన్ కాలనీ, ఫ్లాట్ నం.2, బేగంపేట్, హైదరాబాద్-500016.

బి సర్ఫసీ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వబడిమేమనగా, నిడొ హెమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇందు ఆ తరువాత నిడొ గా పేర్కొనబడును) (గతంలో ఇడెల్‌పీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేరుగలది) నుండి వారు పొందిన రుణ సదుపాయాల యొక్క అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించుటలో దిగువ రుణగ్రహీతలు డిఫాల్టైనందారు మరియు సదరు రుణ ఖాతాలు నాన్-పెర్ఫార్మింగ్ అసెట్స్ (ఎన్‌పిఎ)గా వర్గీకరించబడినవి. వారికి వారి చివరి సారిగా తెలిసిన చిరునామాకు ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (సార్ఫసీ యాక్ట్) యొక్క సెక్షన్ 13(2) క్రింద వారికి డిమాండ్ నోటీసు జారీచేయబడినది. దీనికి అదనంగా సదరు డిమాండ్ నోటీసును ఈ బహిరంగ ప్రకటన ద్వారా కూడా వారికి తెలియజేయబడుచున్నది.
రుణగ్రహీతల, సెక్యూరిటీస్, బకాయి మొత్తాలు, సెక్షన్ 13(2) క్రింద పంపిన డిమాండ్ నోటీసు మరియు వారి క్లెయించేయాల్సిన మొత్తాల వివరాలు ఇందు దిగువ ఇవ్వబడినవి:

3. రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, హామీదారు పేరు& చిరునామా మరియు రుణ మొత్తాలు:
నాగలక్ష్మి అన్నందేవుల (రుణగ్రహీత) అన్నందేవుల వెంకట మణికంఠ (సహ-రుణగ్రహీత), డోర్ నం.8-52, పల్లపు వీధి, కేశవరం, తూర్పు గోదావరి-533341, తూర్పు గోదావరి, ఆంధ్రప్రదేశ్.
ఎల్ఎఎన్ నం.: L103SBIST000005331993 **రుణ ఒప్పంద తేది: 22 డిసెంబర్, 2023.**
రుణ మొత్తాలు: రూ.25,00,000/- (రూపాయలు ఇరువై ఐదు లక్షలు మాత్రమే)
ఎన్‌పిఎ తేది: 06.04.2026 **డిమాండ్ నోటీసు తేది:** 23.04.2026
బకాయి మొత్తాలు: 24.04.2026 నుండి తదుపరి వడ్డీతోపాటు 23.04.2026 నాటికి చెల్లించాల్సిన బకాయి **రూ.26,41,842.51 పై.లు** (రూపాయలు ఇరువై ఆరు లక్షల నలభై ఒక వేల ఎనిమిది వందల నలభై రెండు మరియు యాభై ఒక పైసలు మాత్రమే)
ఆస్తి యొక్క షెడ్యూలు: తూర్పు గోదావరి జిల్లా, అనపర్తి సబ్-రిజిస్ట్రార్, కోనసీమ జిల్లా, మండపేట మండలం, కేశవరం గ్రామపంచాయతి, కేశవరం గ్రామం, సర్వే నం.189/2, సైటు విస్తీర్ణం 91.40చ.గ.లు, అసెస్మెంట్ నం.1251 దగ్గరలో, డోర్ నం.8-52, ఆర్.సి.సి. భవనము (గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు) కొలతలు మరియు **సరిహద్దులు:** తూర్పు: 31-00అ.ల రోడ్డు, పడమర: 30-06అ.లు అరవ పోతురాజు ఇల్లు, ఉత్తరం: 27-00అ.లు, దక్షిణం: 26-06అ.లు బందరు వెంకన్న యొక్క పెంటగొయ్యి సైటు. పై సరిహద్దుల్లో అన్ని ఈజిమెంటరీ & అవసర హక్కులతో ఆర్.సి.సి.భవనము (గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు) లో 91.4చ.గ.లు.

4. రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, హామీదారు పేరు& చిరునామా మరియు రుణ మొత్తాలు:
పిల్ల వెంకన్నబాబు (రుణగ్రహీత) పిల్ల దేవి (సహ-రుణగ్రహీత), డోర్ నం.71, రామాలయం వీధి, శ్రీకృష్ణపట్నం, రాజానగరం మండలం, శ్రీకృష్ణపట్నం,-533296, రాజమండ్రి, ఆం.ప్ర.,
ఎల్ఎఎన్ నం.: L1030STHL000005337588 **రుణ ఒప్పంద తేది: 31 జనవరి 2025.**
రుణ మొత్తాలు: రూ.21,14,000/- (రూపాయలు ఇరువై ఒక లక్షల పద్నాలుగు వేలు మాత్రమే)
ఎన్‌పిఎ తేది: 06.04.2026 **డిమాండ్ నోటీసు తేది:** 23.04.2026
బకాయి మొత్తాలు: 24.04.2026 నుండి తదుపరి వడ్డీతోపాటు 23.04.2026 నాటికి చెల్లించాల్సిన బకాయి **రూ.22,03,997.35 పై.లు** (రూపాయలు ఇరువై రెండు లక్షల మూడు వేల తొమ్మిది వందల తొంబై ఏడు మరియు ముప్పై ఐదు పైసలు మాత్రమే)
ఆస్తి యొక్క షెడ్యూలు: తూర్పు గోదావరి జిల్లా, రాజన్నగూడెం సబ్-రిజిస్ట్రార్, రాజన్నగూడెం మండలం, శ్రీకృష్ణపట్నం గ్రామపంచాయతి, శ్రీకృష్ణపట్నం గ్రామం, డోర్ నం.3-182, ఆర్.ఎస్.నం.316, విస్తీర్ణం 140-6చ.గ.ల సైటులో ఆర్.సి.సి.రూఫ్ రెసిడెన్షియల్ భవనము వద్దగల ల్యాండ్ యొక్క మొత్తం భాగం. మరియు **సరిహద్దులు:** తూర్పు: 36-0" పంచాయతి రోడ్డు, దక్షిణం: 35'0"ల మర్గాని ఆదినారాయణ సైటు, పడమర: కొండెపూడి చక్రపాణి 36'-0"సైటు, ఉత్తరం: 35'-0" పంచాయతి రోడ్డు.

ఈ నోటీసు యొక్క 60 రోజుల్లోగా ఇందు పై పేర్కొన్న బకాయి మొత్తాలను పూర్తిగా చెల్లించవలసిందిగా ఇందుమూలంగా పై రుణగ్రహీతలను కోరబడుచున్నది, విఫలం చెందిన ఏదైతే, క్రింది సంతకందారు పై పేర్కొన్న సెక్యూరిటీస్‌ను స్వాధీనంచేసుకొనుటకు సార్ఫసీ యాక్ట్ క్రింద చర్యలను తీసుకొందురు. సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారం దయచేసి గమనించండి: మా ముందస్తు అనుమతి లేకుండా మీరు అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల ద్వారా పై పేర్కొన్న సెక్యూరిటీస్‌ను బదిలీచేయుట నుండి నిషేదింపబడినారని దయచేసి గమనించగలరు.

ప్రదేశం: ఆం.ప్ర.
తేది: 07.05.2026
సం/- అధీకృత అధికారి,
నిడొ హెమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున
(గతంలో ఇడెల్‌పీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరుగలది)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయము, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

Ref. B1/86/2025 **ది.05-05-2026**

భూసేకరణ చట్టం, 2013లోని సెక్షన్ 93(1) ప్రకారం

(ఉపసంహరణ)

2013 భూసేకరణ చట్టంలోని సెక్షన్ 93 లోని సబ్-సెక్షన్ (1) ప్రకారం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, బుట్టాయిగూడెం మండలం, బుట్టాయిగూడెం గ్రామంలోని ఆర్.ఎస్. నెం.లోని క్రింద పేర్కొన్న షెడ్యూల్‌లోని భూమికి భూ సమస్యలు మరియు కోర్టు కేసు పెండింగ్‌లో ఉన్నది. కావున ఇందుమూలంగా ఉపసంహరించుకుంటుంది. పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ క్రింద ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం ద్వారా 2013 నాటి భూసేకరణ, పునరావాసం మరియు పునరావాసంలో న్యాయమైన పరిహారం మరియు పారదర్శకత చట్టం 30 యొక్క సెక్షన్-19(1) కింద రూఢీ ప్రకటన నోటిఫికేషన్ మొత్తం Ac. 6.06 సెంట్లు విస్తీర్ణంలో సర్వే నెం. 627, అంటే పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ కింద వారి నుండి సేకరించిన భూములకు బదులుగా పునరావాసం మరియు పునరావాసం కింది వి.ఆర్.పురం మండలంలోని సోములగూడెం గ్రామంలోని గిరిజన భూమిని కోల్పోయిన వారికి ప్రజా ప్రయోజనం కోసం భూమిని కేటాయించడం కోసం అవసరమైనట్లుగా రెండు దినపత్రికలలో మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసాధారణ గెజిట్ నెం. PIP/24/2026, తేది. 10-04-2026లో ప్రచురించబడింది.

షెడ్యూలు

జిల్లా: ఏలూరు మండలం: బుట్టాయిగూడెం గ్రామము: బుట్టాయిగూడెం

క్రమ నెం.	రూఢి ప్రకటనలో క్రమ సంఖ్య	సర్వే నెంబరు	భూసేకరణ క్రింది విస్తీర్ణం (య.సెంట్లు)	భూమి తరగతి	సంబంధిత ఆసామి పేరు/ భూమితో సంబంధం ఉన్న వ్యక్తి పేరు/ ఆసక్తి గల వారు మరియు చిరునామా	సరిహద్దులు తూర్పు	పడమర	ఉత్తరం	దక్షిణం	చెట్లు కట్టడములు ఇతరముల వివరములు
1	2	627	6.06	పల్లం	1. గోద్దుముక్కల వెంకట రామరాజు, 2. పసల వెంకట దుర్గా ప్రసాద్	631	666	626	628	బోరు-1, తాడి చెట్లు-4
		మొత్తం:	6.06							

సం/- **కె.ఆంజనేయులు**
స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ),
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్,
వి.ఆర్.పురం యూనిట్-2, చింతూరు

సం/- **వి.అభిషేక్,** ఐ.ఎ.ఎస్.,
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) (ఎఫ్.ఎ.సి.,)
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్,
రాజమహేంద్రవరం

గౌరవనీయ డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ విశాఖపట్నం
Goverment Of India

ఓ.ఏ. నెం. 448/2024
డెట్ రికవరీ ట్రిబ్యునల్ (విధానం) నియమాలు, 1993లోని రూల్ 5, సబ్-రూల్ (2ఎ)తో కలిపి, చట్టంలోని సెక్షన్ 19, సబ్-సెక్షన్ (4) క్రింద సమన్లు.
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, భీమవరం మెయిన్ బ్రాంచ్, తాతవర్తివారి వీధి, భీమవరం-534201.
మరియు
మెస్సర్స్ ఎంబి ట్రేడర్స్ అండ్ డెవలపర్స్

1. మెస్సర్స్ వీడీ ట్రేడర్స్ అండ్ డెవలపర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్ శ్రీ పేదాపాటి సుధాకర్, ఆర్.ఎస్.నెం: 355/3ఎ, డి.నెం: 13-10-2/2, బేతనిపేట, మిషన్ హాస్పిటల్ రోడ్, గురుపూడి, భీమవరం, పశ్చిమ గోదావరి-534201.
2. శ్రీ పేదాపాటి సుధాకర్, మేనేజింగ్ పార్టనర్ మెస్సర్స్ వీడీ ట్రేడర్స్ అండ్ డెవలపర్స్, ఆర్.ఎస్.నెం: 355/3ఎ, డి.నెం: 13-10-2/2, బేతనిపేట, మిషన్ హాస్పిటల్ రోడ్, గురుపూడి, భీమవరం, పశ్చిమ గోదావరి-534201.
3. శ్రీమతి పాలపర్తి శ్రీ దీప (మరణించినారు), భర్త: పేదాపాటి సుధాకర్, డి.నెం: 13-10-2/2, బేతనిపేట, మిషన్ హాస్పిటల్ రోడ్, గురుపూడి, భీమవరం - 534201.
4. శ్రీ శ్రీరాముల నాగు, తండ్రి: భరణ కుమార్, డి.నెం: 13-18-7/3, నల్లం వారి తోట, భీమవరం-534201.
చట్టబద్ధమైన వారసులు:
5. కుమారి పేదాపాటి మేఘన, తండ్రి: శ్రీ పేదాపాటి సుధాకర్ (మెస్సర్స్ ఎంబి ట్రేడర్స్ అండ్ డెవలపర్స్ మేనేజింగ్ పార్టనర్, పేదాపాటి శ్రీ దీప గారి వారసురాలు), ఆర్.ఎస్.నెం: 355/3ఎ, డి.నెం: 13-10-2/2, బేతనిపేట, మిషన్ హాస్పిటల్ రోడ్, గురుపూడి, భీమవరం, పశ్చిమ గోదావరి -- 534201.
6. శ్రీ పేదాపాటి భాను శ్రీ, తండ్రి: శ్రీ పేదాపాటి సుధాకర్ (మెస్సర్స్ ఎంబి ట్రేడర్స్ అండ్ డెవలపర్స్ మేనేజింగ్ పార్టనర్, పేదాపాటి శ్రీ దీప గారి వారసురాలు), ఆర్.ఎస్.నెం: 355/3ఎ, డి.నెం: 13-10-2/2, బేతనిపేట, మిషన్ హాస్పిటల్ రోడ్, గురుపూడి, భీమవరం, పశ్చిమ గోదావరి-534201.

డి5 & డి6 కు వార్తాపత్రిక ప్రకటన ద్వారా సమన్లు

డి 5: కుమారి పేదాపాటి మేఘన, తండ్రి: శ్రీ పేదాపాటి సుధాకర్ (మెస్సర్స్ ఎంబి ట్రేడర్స్ అండ్ డెవలపర్స్ మేనేజింగ్ పార్టనర్, పేదాపాటి శ్రీ దీప గారి వారసురాలు), ఆర్.ఎస్.నెం: 355/3ఎ, డి.నెం: 13-10-2/2, బేతనిపేట, మిషన్ హాస్పిటల్ రోడ్, గురుపూడి, భీమవరం, పశ్చిమ గోదావరి -- 534201.
డి 6: కుమారి పేదాపాటి మేఘన, తండ్రి: శ్రీ పేదాపాటి సుధాకర్ (మెస్సర్స్ ఎంబి ట్రేడర్స్ అండ్ డెవలపర్స్ మేనేజింగ్ పార్టనర్, పేదాపాటి శ్రీ దీప గారి వారసురాలు), ఆర్.ఎస్.నెం: 355/3ఎ, డి.నెం: 13-10-2/2, బేతనిపేట, మిషన్ హాస్పిటల్ రోడ్, గురుపూడి, భీమవరం, పశ్చిమ గోదావరి -- 534201.

డి. 06.07.2026 న ఓ.ఏ. 448/2024 ను గౌరవనీయులైన ప్రిసైడింగ్ ఆఫీసర్/రిజిస్ట్రార్ ముందు విచారణకు జాబితా చేయబడింది.

అనగా, ఈ గౌరవనీయ ట్రిబ్యునల్ చట్టంలోని సెక్షన్ 19(4) క్రింద, **రూ. 87,72,933.92/-** (అక్షరాలా ఎనభై ఏడు లక్షల డెబ్బై రెండు వేల తొమ్మిది వందల ముప్పై మూడు రూపాయలు మరియు తొంభై రెండు పైసలు మాత్రమే) బకాయిల రికవరీ కోసం మీపై దాఖలు చేసిన దరఖాస్తు (దరఖాస్తుతో పాటు డాక్యుమెంట్స్ కాపీలు మొదలైనవి జతచేయబడ్డాయి)పై సమన్లు/నోటీసు జారీ చేయడానికి సంతోషించింది. చట్టంలోని సెక్షన్ 19, సబ్-సెక్షన్ (4) ప్రకారం, మీకు, డిఫెండెంట్లకు ఈ క్రింది విధంగా ఆదేశాలు జారీ చేయబడ్డాయి:
(1) సమన్లు అందిన ముప్పై రోజులలోగా, కోరిన ఉపశమనాన్ని ఎందుకు మంజూరు చేయకూడదో కారణం చూపబడింది.
(2) అసలు దరఖాస్తులోని క్రమ సంఖ్య 3ఎ క్రింద అప్లికెంట్ పేర్కొన్న ఆస్తులు మరియు ఆస్తి వివరాలు కాకుండా ఇతర ఆస్తులు లేదా ఆస్తుల వివరాలను తెలియజేయబడింది.
(3) ఆస్తుల జప్తు కోసం దరఖాస్తు విచారణ మరియు పరిష్కారం పెండింగ్‌లో ఉన్నందున, మీరు సురక్షిత ఆస్తులు లేదా అసలు దరఖాస్తులోని క్రమ సంఖ్య 3ఎ క్రింద వెల్లడించిన ఇతర ఆస్తులు మరియు ఆస్తులను విక్రయించడం లేదా బదిలీ చేయడం నిరోధించబడింది.
(4) మీరు ట్రిబ్యునల్ యొక్క ముందస్తు అనుమతి లేకుండా, మీ సాధారణ వ్యాపార కార్యకలాపాల మినహా, భద్రతా వడ్డీ సృష్టించబడిన ఏదైనా ఆస్తులను మరియు/లేదా అసలు దరఖాస్తులోని క్రమ సంఖ్య 3ఎ క్రింద పేర్కొన్న లేదా వెల్లడించిన ఇతర ఆస్తులను మరియు ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతర మార్గాల ద్వారా బదిలీ చేయకూడదు.
(5) మీరు సాధారణ వ్యాపార కార్యకలాపాల సమయంలో సెక్యూర్డ్ ఆస్తులు లేదా ఇతర ఆస్తులు మరియు ఆస్తుల అమ్మకం ద్వారా వచ్చిన అమ్మకం ఆదాయాలను లెక్క చూపడానికి మరియు అటువంటి ఆస్తులపై భద్రతా వడ్డీని కలిగి ఉన్న బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థలలో నిర్వహించబడే ఖాతాలో అటువంటి అమ్మకం ఆదాయాలను జమ చేయడానికి బాధ్యులు అవుతారు.
మీరు వ్రాతపూర్వక స్టేట్‌మెంట్‌ను దాని కాపీలను అప్లికెంట్‌కు అందజేయాలని మరియు **డి. 06.07.2026 న ఉదయం 10:30** గంటలకు రిజిస్ట్రార్ ముందు హాజరు కావాలని కూడా ఆదేశించబడింది. అలా చేయడంలో విఫలమైతే, మీ గైర్హాజరులో దరఖాస్తు విచారించబడి మరియు నిర్ణయించబడుతుంది.
నా చేతుల మీదగా మరియు ఈ ట్రిబ్యునల్ యొక్క ముద్రతో డి.06.05.2026 తేదీన ఇవ్వబడింది.
అధీకృత అధికారి సంతకం
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం.

Chola Enter a better life
చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ కార్యాలయం: చోలా క్రెస్ట్, సి54 మరియు 55, సూపర్ బి-4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600 032, టి.ఎన్.